News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :108 | ఖమ్మం | బుధవారం, జూన్ 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోం..

### ఆపేందుకు ఏం చేయాలో అన్ని చేస్తం: మంత్రి ఉత్తమ్



గోదావరి నదిపై ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం (జూన్ 3) మీడియా ప్రతినిధులతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న బనకచర్ల ప్రాజెక్టును మేం వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి అన్నీ ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్?తో మాట్లాడామని.. ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని కోరామని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్?పై మా అభ్యంతరాలు ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు, కేంద్ర జలశక్తి మంత్రికి లేఖలు రాశామని చెప్పారు.
బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ఇంకా ఏం ప్రయత్నాలు చేయాలో చేస్తామని స్పష్టం చేశారు. బనకచర్ల ఆపడానికి ఏం చేయాలో అన్ని ప్రయత్నాలు చేస్తామని తేల్చి చెప్పారు.

# మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చు రూ.31కోట్లే

### కంటెస్టెంట్లకు 30 తులాల గోల్డ్ ఇచ్చామనేది పచ్చి అబద్ధం





- గత ప్రభుత్వంలో టూరిజం ప్రమోషన్లకే రూ.115 కోట్లు ఖర్చు పెట్టిండ్రు
- బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలను నిరూపించాలి
- అందాల పోటీలతో తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసింది
- టూరిజం, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్
- మంత్రి జూపల్లి కృష్ణారావు

మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసిందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. రాష్ట్రంలో మిస్ వరల్డ్ పోటీలు గ్రాండ్ గా నిర్వహించామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు.
పోటీదారులు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం అని చెప్పారు. తెలంగాణ ఆతిథ్యానికి అతిథులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు.సొంత పత్రికలు మీడియాలో తప్పుడు కథనాలు ఇచ్చారన్నారు. కంటెస్టెంట్ల కాళ్లు కడిగారని తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు జూపల్లి. ఐఏస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్న ఘనత కేసీఆర్ దేనన్నారు. గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తే కొందరు పలుచన చేయాలని చూశారన్నారు జూపల్లి . మిస్ వరల్డ్ నిర్వహించేందుకు ఎన్నో దేశాలు,రాష్ట్రాలు పోటీపడ్డాయన్నారు.

వివరాలు 2లో..

### పదేండ్లలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలె..

# కమీషన్ల కోసం మాత్రం కాళేశ్వరం కట్టిండు



రాష్ట్రంలో 20 లక్షలమందికి ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను అందజేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరులోని 677 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 526 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలన లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కమీషనర్ల కోసం మాత్రం కేసీఆర్?కాళేశ్వరం కట్టించారన్నారు. ' కేసీఆర్ సర్కార్ రాష్ట్రాన్ని దివాలా తీసింది. లక్ష కోట్ల తో ప్రాజెక్టును నిర్మించి కమిషన్లు దండుకున్నారు. ఆ పైసలతో రాష్ట్రంలోని అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేది. డబుల్?బెడ్?రూమ్?ఇండ్ల ఇస్తామని పదేండ్లు ప్రజలను మోసం చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. అర్హులందరికీ ఇండ్లను అందిస్తాం.
ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరు ఊహించని విధంగా పేదల కోసం సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుంది.' అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్?వెంకటస్వామి అన్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నేత రెడ్యానాయక్ పై కేసు నమోదు

- డోర్నకల్ లో నిన్న పోటాపోటీగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ర్యాలీలు
- ఇరు వర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ
- పోలీసు విధులకు విఘాతం కలిగించారంటూ కేసు నమోదు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీఆర్ఎస్ సీనియర్ నేత, డోర్నకల్ మాజీ శాసన సభ్యులు రెడ్యానాయక్‌తో పాటు మరో 17 మందిపై పోలీసులు ఈరోజు కేసు నమోదు చేశారు. నిన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య జరిగిన ఘర్షణ, అనంతరం

వివరాలు 2లో..

# దీపావళి, సంక్రాంతి కలిపి చేసుకుందాం

- విజయవాడలో రేషన్ షాపులు తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల
- గత వైసీపీ ప్రభుత్వం అరాచకాలు చేసిందంటూ ఫైర్
- గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన దినం అని వెల్లడి
- ప్రజలందరూ పండుగ చేసుకోవాలని పిలుపు



విజయవాడ విద్యాధరపురం సర్కిల్ లో షాప్ నెంబర్ 10, మరియు 15 చౌక దుకాణాల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ సౌరబ్ గౌర్ తో కలిసి నేడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై ధ్వజమెత్తారు.వైసీపీ ఐదేళ్లు చేసిన

వివరాలు 2లో..

# అత్యంత పారదర్శకంగా 'భూభారతి'

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం: రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో

వివరాలు 2లో..

# బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యను 24 గంటల్లో పరిష్కరించాం



- బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యపై మంత్రి లోకేశ్ తక్షణ స్పందన
- 24 గంటల్లోనే శ్రీ సత్యసాయి జిల్లా జవానుకు ఊరట
- వైసీపీ నేత కబ్జా చేసిన రెండెకరాల భూమికి విముక్తి
- సెల్ఫీ వీడియో ద్వారా జవాను ఆవేదన, రంగంలోకి దిగిన అధికారులు
- సర్వే చేసి, పోలీసుల సమక్షంలో హద్దులు నిర్ణయించి సమస్య పరిష్కారం

శ్రీ సత్యసాయి జిల్లా, అమరాపురం మండలం, ఉదుకూరు గ్రామానికి చెందిన డి. నరసింహమూర్తి ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో బీఎస్ఎఫ్ జవానుగా దేశ సేవలో ఉన్నారు. ఆయన సతీమణి తల్లిదండ్రులకు చెందిన రెండెకరాల భూమి అమరాపురం మండలం కె.శివరం గ్రామంలో ఉంది. అయితే,

వివరాలు 2లో..

### అంబేద్కర్ పేరు చెప్పి ఆర్ఎస్పీ లూటీ..

# యూనిఫామ్స్.. దుప్పట్లనూ వదల్లేదు



- 240 మంది పిల్లల కోడింగ్ రూ. 4 కోట్లా?
- గురుకులాలపై విజిలెన్స్ విచారణ చేయాలె
- బండారం బయటపెట్టిన సామ రామ్మోహన్ రెడ్డి

వివరాలు 2లో..

# డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్



భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులం దరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్

వివరాలు 2లో..

# జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు



- గంజాయి బ్యాచ్ ను కలవడమేంటని జగన్ కు రఘురామ ప్రశ్న
- పోలీసులపై హత్యాయత్నం చేసినవారికి జగన్ అండదండలా? అని మండిపాటు
- నన్ను కస్టడీలో కొట్టించింది జగనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు

వివరాలు 2లో..

# ఈ సాల కప్ నమదే!

ఈ సాల కప్ నమదే (ఈ ఏడాది కప్ మనదే) అంటూ... 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తొలిసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ట్రోఫీని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ సూపర్ కింగ్స్‌పై అద్భుత విజయం సాధించి, బెంగళూరు నగరానికి చిరస్మరణీయమైన రాత్రిని అందించింది. ఈ చారిత్రక విజయంతో నగరం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. మ్యాచ్ ముగిసిన వెంటనే బెంగళూరు వీధులు జనసంద్రంగా మారాయి. అభిమానులు జెండాలు ఊపుతూ, బాణాసంచా కాలుస్తూ, నినాదాలతో హోరెత్తించారు. ఇందిరానగర్ నుండి కోరమంగళ వరకు, ఎంజీ రోడ్ నుండి బ్రిగేడ్ రోడ్ వరకు నగరం మొత్తం ఎరుపు, బంగారు వర్ణాలతో నిండిపోయింది. అభిమానుల పాటలు, నృత్యాలు, కేరింతలతో రాత్రంతా సందడి వాతావరణం నెలకొంది. చర్చ్ స్ట్రీట్‌లోని పబ్‌లు, కేఫ్‌ల వద్ద వందలాది మంది అభిమానులు గుమిగూడి మ్యాచ్ చివరి క్షణాలను వీక్షించారు. ఆర్సీబీ గెలుపు ఖరారైన వెంటనే, అపరిచితులు సైతం ఆనందంతో ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. యువకులు బాణాసంచా కాల్చగా, “ఈ సాలా కప్ నమదే!” నినాదాలు మిన్నంటాయి. సోషల్ మీడియాలో షేర్ అయిన



వీడియోలు అక్కడి ఉద్విగ్న వాతావరణాన్ని కళ్లకు కట్టాయి. “ఇది దీపావళి కాదు, బెంగళూరులో ఆర్సీబీ దివస్!” అని ఒక యూజర్ పోస్ట్ చేయగా, “బ్రిగేడ్ రోడ్ ఇంత సజీవంగా ఎప్పుడూ కనిపించలేదు - 18 ఏళ్ల ఆశ, నమ్మకం, అభిరుచి చివరికి ఫలించాయి!” అని మరో యూజర్ రాశారు. ముఖ్యంగా కోరమంగళ, ఇందిరానగర్ ప్రాంతాల్లో బైక్‌లు, కార్లపై ఆర్సీబీ జెండాలతో అభిమానులు ప్రదర్శనలు నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాలుగా జట్టుకు అండగా నిలిచిన విరాట్ కోహ్లీ పేరుతో నినాదాలు చేశారు. “ఈ క్షణం కోసం 18 ఏళ్లు ఎదురుచూశాం! ఇది కలో నిజమో అర్థం కావడం లేదు,” అని జేపీ నగర్‌లోని ఓ స్పోర్ట్స్ బార్ బయట ఓ అభిమాని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకులు కూడా ఈ సంబరాల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, “ఆర్ఆర్ఆర్.... సీసీసీ.... బీబీబీబీబీబీ.... పంజాబ్‌ను ఓడించి ఎట్టకేలకు ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకున్న ఆర్సీబీకి అభినందనలు. విరాట్ కోహ్లీ 18 ఏళ్ల అంకితభావంపై ఈ విజయం నిర్మితమైంది. ప్రతి ఆర్సీబీ ఆటగాడు నిజమైన ఛాంపియన్‌లా ఆడాడు. ఇది చారిత్రక రోజు.
ఈ సాలా కప్ నమ్దే!” అని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా, “18 ఏళ్ల నిరీక్షణ%‌ౌ% ఇది విలువైనది. ధన్యవాదాలు, ఆర్సీబీ!” అంటూ తన స్పందనను తెలిపారు.నగరవ్యాప్తంగా సంబరాలు మిన్నంటుతున్న వేళ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెంగళూరు పోలీసులు అదనపు సిబ్బందిని మోహరించి, భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆర్సీబీ విజయం కేవలం కరువు తీర్చడమే కాకుండా, నగరాన్ని ఆనందంలో ఏకం చేసింది. కష్టసుఖాల్లో జట్టుకు అండగా నిలిచిన లక్షలాది మంది అభిమానులకు ఈ విజయం కేవలం ట్రోఫీ మాత్రమే కాదు - 18 ఏళ్లుగా వారు కంటున్న కల నెరవేరిన క్షణం.

# డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

(ఇర్వింగ్)లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోపెల్ సిటీ కౌన్సిల్ మెంబర్ రమేశ్ ప్రేమ్ కుమార్, ఎన్ఆర్ఐ భారాస అమెరికా విభాగం అధ్యక్షుడు తన్నీరు మహేశ్, ఎన్ఆర్ఐ భారాస గ్లోబల్ కన్వీనర్ బిగాల మహేశ్, నేతలు ఎల్.రమణ, తాతా మధు, గ్యాదరి బాలమల్లు, నవీన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి,
కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్క సుమన్, గువ్వల బాలరాజు, గండ్ర వెంకటరమణారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గాదరి కిశోర్, క్రాంతి కిరణ్, పైలట్ రోహిత్‌రెడ్డి, కోరుకంటి చందర్, నోముల భగత్, బానోతు చంద్రావతి, గండ్ర జ్యోతి, దామోదర్, జాన్సన్ నాయక్, అమరేందర్‌రెడ్డి, రఘువీర్‌సింగ్, యుగంధర్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, అభిలాష్ రంగినేని, సోమ ఉపేందర్‌రెడ్డి, వంశీరెడ్డి, అరవిందరావు తక్కెళ్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి, సంక్రాంతి కలిపి చేసుకుందాం

- మొదటి పేజి తరువాయి

అరాచకాలు అన్ని ఇన్ని కావు అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో అవినీతి చేశారు కనుకే ప్రజలు తిరస్కరించారన్నారు. రేపు (జూన్ 4) దీపావళి, సంక్రాంతి కలిపి పండగ చేసుకుందాం అని పిలుపునిచ్చారు.“గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన సందర్భాన్ని దీపావళిగా జరుపుకోవాలి. ప్రతి ఇంటి వద్ద రంగులతో ముగ్గులు వేసి సంక్రాంతిలా ఆనందంగా జరుపుకోవాలి” అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుక జరిపారు. తన పర్యటనలో, తొలుత విజయవాడ విద్యాధరపురంలో వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లిన మంత్రి నాదెండ్ల స్వయంగా రేషన్ సరుకులు అందజేశారు. కొద్దిసేపు వృద్ధ దంపతులతో మాట్లాడారు.. కొత్త రేషన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డీలర్లు ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు.. అనంతరం విద్యాధరపురం చెరువు సెంటర్ నందున రెండు షాపులను మంత్రి తనిఖీ చేశారు. బయట డిస్ప్లే బోర్డు ఏర్పాటు. ఇంటర్నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.డీలర్ల అందిస్తున్న మెటీరియల్ నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇంటింటికీ సేవ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఎనీ టైం రేషన్ అదేవిధంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15 తేదీల్లోపు ఉదయం సాయంత్రం వేళల్లో రేషన్ షాప్ నుంచి లబ్ధిదారులు వారి అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులు తీసుకున్న సౌకర్యం కల్పించామన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఇప్పటికి మూడు రోజుల్లో 62 లక్షల 14 వేల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులను అందించమన్నారు. అంటే దాదాపు 42.14 శాతం మందికి మూడు రోజుల్లో సరుకులు అందజేసినట్టు తెలిపారు.
అదేవిధంగా 65 సంవత్సరముల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ లోపు వారి ఇంటి వద్దకే సరుకులు అందజేస్తామని మాటిచ్చామని అన్నారు... అందులో భాగంగా మూడు రోజుల్లో ఆరు లక్షల మందికి వారి ఇంటి వద్దనే సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ లోపు మిగిలిన వృద్ధులు దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు అందజేస్తామని వివరించారు.
రేషన్ షాప్‌లలో వినియోగదారుల కోసం సౌకర్యవంతమైన వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న పాత విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాం అని గుర్తు చేశారు. రేషన్ సరఫరాలో పొరపాట్లకు తావులేకుండా సేవా భావంతో పని చేయాలని డీలర్లకు సూచించారు.ద

# అత్యంత పారదర్శకంగా ‘భూభారతి’

- మొదటి పేజి తరువాయి

సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చు రూ.31కోట్లే

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు మంచి అవకాశం వచ్చిందన్నారు. టూరిజం ప్రమోషన్ కోసం బీఆర్ఎస్ వందల కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. విదేశాల టూర్ల కోసమే బీఆర్ఎస్ 119కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. చేనేత కళాకారుల ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందన్నారు జూపల్లి.
ఇటీవల హైదరాబాద్ లో జరిగిన మిస్ వరల్డ్-2025 విజేతగా థాయిలాండ్ సుందరి ‘ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ’ నిలిచింది. మే 31 హైదరాబాద్?లోని హైటెక్స్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ ఫినాలేలో విజేతగా నిలిచి 72వ ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకుంది. రన్నర్ గా మిస్ ఇథియోపియా నిలిచింది.

**మిస్ ఇంగ్లాండ్ పై ఏమీ జరగలేదు..ఆమె**

**ఆరోపణల్లో వాస్తవం లేదు: మంత్రి జూపల్లి**

తనపట్ల మిస్ బిహేవ్ చేశారని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలను ఖండించారు మంత్రి జూపల్లి. ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దీనిపై కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. మిస్ ఇంగ్లాండ్ ను ఇబ్బంది పెట్టారనేది వాస్తవం అయితే మిగతా 108 మంది పోటీదారులు చివరి వరకు ఉండేవారు కాదన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులకు వచ్చిన వాళ్లు చివరిదాకా చాలా హ్యాపీగా ఉన్నారని చెప్పారు. ఏమీ జరగని దానికి ఏదో జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్లను ఇబ్బంది పెడితే..మళ్లీ మళ్లీ తెలంగాణకు రావాలని ఉందని ఎందుకు చెబుతారని ప్రశ్నించారు జూపల్లి. మిస్ వరల్డ్ విన్నర్ గా గెలిచిన థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాతకు తెలంగాణ ఆతిథ్యం, ఇక్కడి పర్యాటక ప్రాంతాలు నచ్చాయని చెప్పారు. తన జీవితంలో హైదరాబాద్ ను మరువ..అ

వకాశం వస్తే మళ్లీ ఇక్కడికి వస్తానని ఓపల్ సుచాత చెప్పారన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మిస్ వరల్డ్ పోటీదారులకు లక్ష రూపాయలకు ప్లేట్ మీల్స్ భోజనం పెట్టారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు..వాళ్లకు పెట్టిన భోజనం ప్లేట్ మీల్స్ రూ.8 వేలేనని జూపల్లి వివరణ ఇచ్చారు.
మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసిందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. రాష్ట్రంలో మిస్ వరల్డ్ పోటీలు గ్రాండ్ గా నిర్వహించామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. పోటీదారులు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం అని చెప్పారు.

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోం..

- మొదటి పేజి తరువాయి

బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో మేం ఒప్పుకోమని తెగేసి చెప్పారు. సముద్రంలో కలిసే నీళ్లే వాడుకుంటామని ఏపీ నేతలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టుపై సరైన సమయంలో స్పందిస్తామని పేర్కొన్నారు.

# అంబేద్కర్ పేరు చెప్పి ఆర్ఎస్పీ లూటీ.. యూనిఫామ్స్.. దుప్పట్లనూ వదల్లేదు

హైదరాబాద్: గురుకుల విద్యాసంస్థల పనిచేసిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ పేరు చెప్పి ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలతో తొక్కారని టీపీసీసీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. తన హయాంలో గురుకులాలు వెలిగిపోయాయంటూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.
240 మంది పిల్లలకు కోడింగ్ చేసేందుకు రూ. 4 కోట్లు ఖర్చు చేశారని, మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తానని రెండింటికి అనుమతి తీసుకున్నారన్నారు. ఈ టెండర్ కూడా పూర్తి చేయలేద ని అన్నారు. ఐఐటీ, జేఈఈ ఆన్లైన్ కోర్స్ కి 20 కోట్లు ఖర్చు పెట్టారని చెప్పారు. లక్ష 20 వేల మందికి కోడింగ్ కి శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. గురుకుల పాఠశాలల్లో అవినీతిపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరారు. పిల్లల యూనిఫామ్స్..దుప్పట్లనూ వదల్లేదని ఆరోపించారు

# బీఆర్ఎస్ సీనియర్ నేత రెడ్యానాయక్ పై కేసు నమోదు

- మొదటి పేజి తరువాయి

చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ కేసు దాఖలైంది.
డోర్నకల్ పట్టణంలో నిన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా ర్యాలీలు నిర్వహించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ప్రయత్నించగా, వారి విధులకు ఆటంకం కలిగించారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనల నేపథ్యంలోనే డోర్నకల్ పోలీసులు రెడ్యానా యక్‌తో సహా మొత్తం 17 మంది బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించారని, పోలీసుల సూచనలను కూడా అతిక్రమించారని పేర్కొన్నారు.
మరోవైపు, పోలీసులు తమ పార్టీ నేతలపై రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేసులు నమోదు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే తమ నేతలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పరిణామాలతో డోర్నకల్ నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విచారణ అనంతరం మరికొంతమందిపై కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు

వైసీపీ అధినేత జగన్ తీరుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను జగన్ పరామ ర్శించడం దిగజారుడు ఓట్ల రాజకీ యాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.“రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలు ఉండవనేది జగన్ లాంటి వారిని చూసే పుట్టింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి ఆయన రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు” అని రఘురామ వ్యాఖ్యానించారు. పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులకు జగన్ అండదండలు అందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యల ద్వారా జగన్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు.
గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు, జగనే తనను కస్టడీలో కొట్టించారని రఘురామ సంచలన ఆరోపణ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఏమీ చేయలేమని ఆయన అన్నారు. “నేరగాళ్లను వెనకేసుకొచ్చే నాయకుడు దొరకడం వైసీపీ నేతల అదృష్టం” అంటూ రఘురామ ఎద్దేవా చేశారు. జగన్ వైఖరి రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఆయన చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు.

# బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యను 24 గంటల్లో పరిష్కరించాం

- మొదటి పేజి తరువాయి

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసిన నాగరాజు అనే వ్యక్తి, తన రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకుని ఈ భూమిని అక్రమంగా కబ్జా చేశారని నరసింహామూర్తి ఆరోపించారు. సరిహద్దుల్లో ఉంటూ తన కుటుంబానికి న్యాయం చేయలేకపోతున్నాననే ఆవేదనతో, ఆయన జమ్మూకశ్మీర్ నుంచే ఓ సెల్ఫీ వీడియో ద్వారా తన గోడును వెళ్లబోసుకున్నారు. తనకు న్యాయం చేయాలని, తన భూమిని తనకు ఇప్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

**మంత్రి లోకేశ్ చొరవ... చకచకా కదిలిన అధికారులు**

ఈ సెల్ఫీ వీడియో మంత్రి నారా లోకేశ్ దృష్టికి రావడంతో ఆయన తక్షణమే స్పందించారు. దేశం కోసం ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సైనికుడికి అన్యాయం జరగడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో స్వయంగా మాట్లాడి, భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, జవాను కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశించారు.
మంత్రి ఆదేశాలతో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఉరుకులు పరుగుల మీద రంగంలోకి దిగింది. అమరాపురం తహశీల్దార్, స్థానిక పోలీసు అధికారులు కె.శివరం గ్రామానికి చేరుకుని, వివాదాస్పద భూమిని క్షుణ్ణంగా సర్వే చేశారు. రికార్డులను పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించుకున్నారు. అనంతరం, పోలీసుల సమక్షంలో భూమికి హద్దులు ఏర్పాటు చేసి, జవాన్ నరసింహామూర్తి కుటుంబానికి ఆ భూమిని అప్పగించారు. దీంతో, గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ భూ వివాదానికి కేవలం 24 గంటల్లోనే శాశ్వత పరిష్కారం లభించింది.

**సైనికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: మంత్రి లోకేశ్**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. “దేశ రక్షణలో నిరంతరం శ్రమిస్తున్న మన సైనికుల సంక్షేమానికి, వారి కుటుంబాల రక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న జవాను తన భూమి కోసం ఆవేదన చెందాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం. నరసింహామూర్తి ఆవేదన నా దృష్టికి వచ్చిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, 24 గంటల్లో సమస్యను పరిష్కరించాం. సైనికులకు ఎలాంటి సమస్య తలెత్తినా, మా ప్రభుత్వం తక్షణమే స్పందించి అండగా నిలుస్తుంది” అని పునరుద్ఘాటించారు.

## పాత్రికేయులకు పక్కా ఇల్లు మంజూరు చెయ్యాలి.

- టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చర్ల ప్రతినిధి (సాయి కౌశిక్), జూన్ 03,** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అటు ప్రభుత్వాని కి ఇటు అధికారులకు తెలియజేస్తూ నిరంతరం శ్రమించే పాత్రికేయులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనునిత్యం శ్రమించే పాత్రికేయుల పట్ల ఉదార స్వభావంతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని జర్నలిస్టుల కుటుంబాలకు విద్య, వైద్యం రాయితీలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న పాత్రికేయుల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగ కల్పన లేక ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరి కీ ఇళ్ల స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చెయ్యాలన్నారు. షెడ్యూల్ ఏరియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లల చదువులకు ప్రైవేట్ పాఠశాలలు రాయితీలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఉదోట సూరిబాబు కోశాధికారి, దొడ్డి హరీ నాగవర్మ, ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, సభ్యులు పుష్పగిరి, జి. లక్ష్మణ్ కుమార్, బి. రాధిక, ఎం సాగర్, బి. వినోద్, మద్ది లక్ష్మీనరసింహ రెడ్డి, జి. సురేష్ రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## వేసవి ఉచిత శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం సందర్భంగా కూచిపూడి నృత్యం, భగవద్గీత శ్లోకాలు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 03 :** శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో, వేసవి ఉచిత శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి శిక్షణ తరగతులు, భగవద్గీత శ్లోకాలు నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ శ్రీ శంకబ్రత బాచ్చి విచ్చేశారు. వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులు కూచిపూడి డాన్స్ ని చక్కగా అభినయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సాంప్రదాయ కలల్ని ప్రోత్సహిస్తూ, కూచిపూడి డాన్స్ ని ప్రదర్శించిన విద్యార్థులను అభినందిస్తూ, బహుమతులను అందజేశారు, భగవద్గీత శ్లోకాలు చెప్పిన విద్యార్థులకు కూడా బహుమతులను అందజేశారు. భగవద్గీతను పూర్తి అర్థాలతో తెలుసుకున్నప్పుడు, అందరూ కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన తెలియజేశారు. స్వయంగా భగవద్గీత శ్లోకాలు వాటి అర్థాలను పిల్లలకు చెప్పడం పోలీస్ కమిషనర్ ప్రత్యేకత. ఇంత మంచి సంప్రదాయ కలల్ని, భగవద్గీత శ్లోకాలను నేర్పిస్తూ మంచి విద్యార్థులుగా తీర్చి దిద్దుతున్న సంస్థ నిర్వాహకులు అప్పారావు ని , సంస్థ సభ్యులను ఆయన అభినందించారు. టెన్త్ క్లాస్ లో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కమిషనర్ బహుమతులను అందించారు. కూచిపూడి డాన్స్ నిరూపించిన డాన్స్ టీచర్ ఎల్ ఇంద్రాణి నరేందర్ రెడ్డి ని కమిషనర్ సత్కరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సి .ఎం .ఏ . జహీర్ అహ్మద్, లీడర్ పేపర్ వ్యవస్థాపకులు వి .వి . రమణమూర్తి , ప్రముఖ సంఘ సేవకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ , ప్రముఖ సంఘ సేవకులు జి . నరసింహ చారి పాల్గొన్నారు.

## చందాయిపేటలో భూ భారతి చట్టం సదస్సు ప్రారంభం, తాసిల్దార్ శ్రీకాంత్





**జూన్ 03, (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చందాయిపెట్ లో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా తాను ఇంతకు ముందు ఉన్న ధరణికి, బదులు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఈ రెవిన్యూ సదస్సు ద్వారా దరఖాస్తు చేసుకుంటే వివిధ స్థాయిలలో ఆ సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని, ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ కార్యక్రమం లో చేగుంట మండల్ తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, సీనియర్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది, ఏఈఓ, శోభరాణి తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు కాలేజీల అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి.

- ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థులను మోసం చేస్తున్న కార్పొరేట్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలి.
- ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేటు కాలేజీలను వెంటనే సీజ్ చేయాలి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 03,** ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు... భద్రాచలం పట్టణం లో ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను, వారి తల్లి తండ్రుల ను ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థులను బురిడీ కొట్టిస్తున్న ప్రైవేటు కాలేజీల యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో యాజమాన్యం నకిలీ బ్రోచర్ల తో ప్రచారం చేస్తుంటే విద్యా శాఖ అధికారులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటోనని ప్రశ్నించారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతుల లేని ప్రైవేటు కాలేజీలపై సంభందిత అధికారులు వెంటనే విచారణ జరిపించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం లో ఆదివాసి విద్యార్థులే ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఉన్నారని ఆదివాసి విద్యార్థులను కార్పొరేట్ కాలేజీలు యాజమాన్యం బురిడీ కొట్టించి ఆదివాసి విద్యార్థులను అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యం కొంతమంది విద్యార్థుల విలువైన సర్టిఫికెట్లు తమ దగ్గర ఉంచుకుని పెండింగ్ ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు విద్యార్థుల చేతికి ఇస్తాం లేకుంటే ఇయ్యాం మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అంటూ విద్యార్థులపై కొంత మంది కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు బుకయిస్తు ఆదివాసి విద్యార్థులను బెదిరిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు మరలా జారకుండా కాలేజీల యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనుమతులకు బిన్నంగా ప్రైవేటు కాలేజీలు నిర్వహిస్తున్న కాలేజీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనుమతులు ఉన్న కాలేజీలను డిస్ ప్లే పెట్టాలని మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు.అనుమతులు లేని కాలేజీలను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. అమాయక ఆదివాసి విద్యార్థులను ర్యాంకుల పేరిట బురిడీ కొట్టిస్తున్న ప్రైవేటు కాలేజీల యాజమాన్యం పై విద్యా హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భద్రాచాలం పట్టణంలోని ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల దాందా యదేచ్ఛగా నడిపిస్తుంటే విద్యా శాఖ అధికారులు నోరు మెదపక పోవాటం కారణాలు ఏమిటోనని అధికారులను ప్రశ్నించారు.విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించి కార్పొరేట్ కాలేజీల పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంపత్ చంద్రరావు కిరణ్ అశోక్ పాల్గొన్నారు.

## ఆలేరు ఆశాజ్యోతి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలన్న పుట్టినరోజు సందర్భంగా ఆలేరు నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించిన సీఎం రేవంత్ రెడ్డి



**బత్తిని ఉప్పలయ్య గౌడ్ ఓ బి సి మండల అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ ఆత్మకూర్**

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఐలన్నపుట్టినరోజు అన్ని మనకుఅందిన రోజు ఆలేరు ఆశాజ్యోతి ఎమ్మెల్యే బీర్ల ఐలన్న పుట్టినరోజు సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఆలేరు నియోజకవర్గం వరాల జల్లు కురిపించడానికి తుర్కపల్లికి వస్తున్న సందర్భంగా 1500 కోట్ల తో అభివృద్ధి పనులకు పునాదిరాయి వేయడంతో ఆలేరు ప్రజల కల నెరవేరబోతుంది మరియు ఆత్మకూరు మండలంలోని 310 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మరియు 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నారు. మన ఎమ్మెల్యే రాత్రనకా పగలనకా మంత్రివర్యుల చుట్టూ మరియు అధికారుల చుట్టూ శ్రమ లేకుండా తిరుగుతూ అనేక అభివృద్ధి పనులతో ఆలేరును పరుగులు పెట్టిస్తుంటే ప్రతిపక్షాలు చూసి ఓర్వలేక చౌకబారిన ఆరోపణలు చేస్తున్నారు అవి ఏవి పట్టించుకోకుండా ఆలేరు అభివృద్ధియే ధ్యేయంగా ఆలేరును అగ్రస్థానంలో చూడాలన్నదే ఐలన్న ఉద్దేశం కావున మన అన్న ఐలన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడానికి ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల నుండి రైతులు కార్మికులు కర్షకులు మేధావులు విద్యార్థులు మహిళా సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సభకు తరలివచ్చి మన ఐలన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలని కోరుకుంటూ....

మీ
బత్తిని ఉప్పలయ్య గౌడ్
ఓబీసీ మండల అధ్యక్షులు
మండల కాంగ్రెస్ పార్టీ
ఆత్మకూరు ఎం

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలి, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



**జూన్ 03 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో మంగళవారం నాడు సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు,మంగళవారం చేగుంట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో, సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామాల్లో జ్వరం, సర్వే నిర్వహించాలని సూచించారు గ్రామాల్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు పిల్లలకు, గర్భవతులకు, అవసరమైన టీకాలను, ఇప్పించాలన్నారు,ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు, పాల్గొన్నారు

## బడిబాట పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం

**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, జూన్ 03, సి కె న్యూస్** అంగన్వాడీ టీచర్లు సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ పాఠశాలలలో గ్రామంలోని అందరు విద్యార్థులను చేర్చేలా తీర్మానం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. తేదీ. 03-06-2025 రోజు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధ్యక్షతన బడిబాట పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు ఎక్కువ శాతం పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని తేదీ 06.06.25 నుండి 19.06.2025 వరకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం కొనసాగించాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరవ తేదీన ఏర్పాటు చేసిన గ్రామ సభలను విజయవంతం చేయాలని అట్టి గ్రామ సభలలో గ్రామంలోని స్వయం సహాయక బృందాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన రోజువారి కార్యక్రమాలను అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి అందరు ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో కచ్చితంగా విద్యార్థులు ప్రవేశాలు పెంచేలా బడీడు పిల్లల తల్లిదండ్రులతో కలిసి వారికి అవగాహన కల్పించి 100 % శాతం ప్రవేశాలు పూర్తి చేయాలనీ అన్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య, మండల మహిళా సమాఖ్య ,స్వయం సహాయక బృందాలు , అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొని పెద్ద ఎత్తున పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనము, స్కాలర్షిప్స్, సహాయ ఉపకరణాల గురించి తెలియజేసి తల్లిదండ్రులను పాఠశాల వైపు ఆకర్షితులను చేయాలి. బడి బయట పిల్లలు ఎవరైనా గమనించినట్లయితే వెంటనే అట్టి పిల్లలను సమీప పాఠశాలలలో నమోదు చేయించాలి. ప్రతి గ్రామం బడి బయట పిల్లలు లేని గ్రామంగా చూసుకోవాలి. జిల్లాలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదును పెంచేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇట్టి జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో గౌరవ జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్, జిల్లా సంక్షేమ అధికారి ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, జిల్లా వెనుకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ జిల్లా స్థాయి అధికారులు, విద్యాశాఖ పై పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## మణుగూరు సిఐ నాగబాబు ని కలిసిన నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ మణుగూరు, సాయి కౌశిక్), జూన్ 03,** మణుగూరు పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు ని నేతాజీ వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి సాలువతో సత్కరించి నేతాజీ బొమ్మతో కూడిన మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ నేతాజీ వాకర్స్ క్లబ్ మణుగూరు లో మంచి కార్యక్రమాలు చేస్తుంది అని,నేతాజీ గ్రౌండ్ లో కనీస సౌకర్యాలు ప్రహరీ గోడ నిర్మాణం, ఓపెన్ జిమ్ వంటి వాటి కోసం కృషి చేస్తున్నారని అభినందించారు. మీరు చేసే మంచి కార్యక్రమాలకు పోలీసు తరుపున మా వంతు సహాయ సహకారాలు వుంటాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సామ శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామమూర్తి, వైస్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ వెంకటేశ్వరావు కోశాధికారి వడ్డాణం రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేశబోయిన తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## తాహెరా బేగం కుటుంబానికి కె హెచ్ ఆర్ ఆర్థిక సహాయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** బి.ఆర్. యస్ కార్యకర్త %వీణ% సత్తార్ సతీమణి తహేర బేగం మరణించడం జరిగింది. వారి మరణానికి సంతాపం తెలియజేస్తూ బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5,000/- ఆర్థిక సాయం పారుపల్లి బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని రంగయ్య గారి అధ్యక్షతన ఇవ్వడం జరిగింది. ఇంటి కార్యక్రమంలో పారుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్,మాజీ వైస్ ఎంపిపి బూడిద రాములు గౌడ్ గారు,పారుపల్లి గ్రామ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లగ్గని లక్ష్మీనారాయణ, దుంపల కిషన్ రెడ్డి,చెవ్వ చంద్రయ్య, లగ్గానీ క్రిష్ణ మూర్తి,దయ్యాల మల్లయ్య, బొడ్డు ఎల్లయ్య, దాసరి ఆంజయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రతిభ రెయిన్బో స్కూల్.

**దేవనకొండ జూన్ 03 సి కే న్యూస్:**మండల కేంద్రంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్షల్లో అద్భుత విజయాలు సాధించారు. పదవ తరగతిలోను 10మంది విద్యార్థుల్లో 9 మంది ఉత్తీర్ణత సాధించగా వివిధ ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో బి. రెహానా ఒకేసారి మూడు గురుకులాల్లో సీట్లు సాధించడం విశేషంగా నిలిచింది. .ఈ అభివృద్ధి చెందుతున్న గ్రామీణ ప్రాంత పాఠశాల నుండి ఈ స్థాయిలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పేరుపొందిన గురుకులాల్లో ప్రవేశం సాధించడం ఒక అరుదైన ఘనతగా నిలిచింది.విద్యార్థుల విజయంలో స్కూల్ కరస్పాండెంట్ అల్లిపీర, హై స్కూల్ హెడ్‌మాస్టర్ రవి, ప్రైమరీ హెడ్‌మిస్ట్రెస్ విశాలాక్షి, టీచింగ్ స్టాఫ్ అందరూ గర్వంగా హర్షం వ్యక్తం చేశారు.

## మిర్చి మార్కెట్లో ఘోర ప్రమాదం

- వాటర్ ట్యాంక్ మీద పడి మృతి చెందిన వ్యక్తి
- బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్





**ఖమ్మం జూన్ 3 సి కే న్యూస్**ఖమ్మం మున్సిపల్ మిర్చి మార్కెట్ లో మంగళవారం ఉదయం పని జరుగుతున్న సమయంలో మార్కెట్లో గల వాటర్ ట్యాంకును కూల్చే క్రమంలో చిరంజీవి తమ్మిశెట్టి మీద వాటర్ ట్యాంక్ పడడంతో అక్కడికక్కడే మరణించాడు.మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు మార్కెట్లో శవాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు.తమకు న్యాయం చేయాలని మార్కెట్లో పనిచేయడం వలన ఇలా జరిగిందని 20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సమస్యను అదుపులో తీసుకుని కేసు నమోదు చేశారు.మిర్చి మార్కెట్ పని కాంట్రాక్టర్,బాధితులకు మధ్య చర్చ జరగడంతో బాధితుడికి న్యాయం చేస్తామని దహన సంస్కారాలకు కొంత మొత్తంలో ఇచ్చినట్టు సమాచారం.బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడంతో మార్కెట్ నుండి వెళ్లిపోయారు.ఏది ఏమైనా మార్కెట్ లో నిండు ప్రాణం పోవడంతో అక్కడ చర్చనీయాంశంగా మారిపోయింది.

## రాయితీ పై వేరుశనగ విత్తనాల పంపిణీ.



**దేవనకొండ సి కే న్యూస్:**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నేతలు అన్నారు. దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల,నేలతలమర్రి, బేతపల్లి, చెల్లెలి చిలిమేల, గ్రామాలలో రైతు భరోసా కేంద్రంలో వారు రాయితీ వేరుశనగను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ , కప్పట్రాళ్ల మల్లికార్జున, సర్పంచులు మహేశ్వర్ రెడ్డి, చిన్న రామప్ప, నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ పనిముట్లు, వేరుశనగ విత్తనాలు రాయితీపై ఇవ్వడం జరుగుతుందని రైతులందరూ తమ పాసుబుక్కు తీసుకొని సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రతి రైతుకు మూడు వేరుశనగ బస్తాలు ఇస్తారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రంగన్న, జ్యోతి, శివలింగం,టిడిపినేతలు ఈరన్న,నాగేంద్ర గౌడు, వెంకటేష ,సురేంద్రబాబు,శేషు గౌడు,కౌలుట్లయ్య, రవికుమార్, గిడ్డయ్య, సురేంద్ర, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం.




**ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 03,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయంలో బడిబాట కార్యక్రమం పై అధికారుల తో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నిర్వహించినారు.ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు..మంగళవారం ఐ.డి. ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 6 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.

బడిబాట కార్యక్రమంలో అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు ఎవరైతే పిల్లలను పంపించడానికి ఇష్టపడటం లేదో దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు అందించే నాణ్యమైన విద్య గురించి వారికి అవగాహన కల్పించి తల్లిదండ్రుల యొక్క డబ్బు వృధా కాకుండా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా రానున్న రెండు వారాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి వాటికి తగిన మరమ్మతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ విద్యా సంవత్సరం పూర్తయ్య నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి అన్ని పాఠశాలలకు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు మరియు పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉల్లాసం యాప్ ద్వారా 15 సంవత్సరాల కంటే పైబడిన వయస్సు వారిలో నిరక్షరాశులను గుర్తించి వారికి అభ్యాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు.అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన లో భాగంగా, పాఠశాలల్లోని ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాలు ఎక్కువగా సేకరించిన పాఠశాలలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 100% ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో తులసి,చింత, ఉసిరి, వెలగ, మునగ మరియు కరివేపాకు చెట్లు విస్తృతంగా నాటాలన్నారు. జిల్లావ్యాప్తంగా అజోల్ల, బయోచార్, కంపోస్ట్ ఎరువుల తయారీ, ఇంకుడు గుంతల నిర్మాణం, ఫామ్ పౌండ్స్ నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మెప్మా పీడీ రాజేష్,జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఏపీఎంలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ.




**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, సి కే న్యూస్** గ్రామ గ్రామానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి నాణ్యమైన విత్తనాల పంపిణీ జరిగి అంతిమంగా రైతులకు ఉపయోగపడేవిదంగా సకాలంలో చేరాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. మంగళవారం సదాశివపేట మండలం మద్దికుంట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ తెలంగాణ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమంను తెలంగాణరాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చే వీడియో కాన్ఫరెన్స్ ( ధృష్య శ్రావణ మాధ్యమం) ద్వారా ప్రారం భించారు. ఇట్టి కార్యక్రమం ద్వారా పంపిణీ చేసిన విత్తనాల వివరాలు: వరి, కందులు, ఇట్టి కార్యక్రమంను ఉద్దేశిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ .. వరి, కంది పంటల యొక్క యాజమాన్య పద్ధతుల గురించి కూలంకషంగా రైతులకు వివరించారు. ఎంపిక చేసిన రైతులందరికీ నాణ్యమైన విత్తనాల పంపిణీ చేసారు. ఇట్టి విత్తనాల యొక్క క్షేత్రాలను శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రసంధర్శణలు చేస్తూ రైతులకు తగు సలహాలు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ విత్తనాల ద్వారా వచ్చిన ఉత్పత్తిని మరలా అవే గ్రామాల్లో వేరే రైతులకు ఇచ్చి వారిచే సేద్యం చేయబడుతుందని చెప్పారు. వరి, కంది పంట యాజమాన్య పద్ధతులు నేల సారాన్ని పెంపొందించే పలు సూచనలను రైతులకు అవగాహన కల్పించారు. సిడిసి చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం కలిగించిన ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని మంచి దిగుబడులు సాధించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, ఎఎంసి చైర్మన్, సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట లక్ష్మి, వ్యవసాయ శాఖ సిబ్బంది మండల వ్యవసాయ అధికారి జి.రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీదర్ , శిరీష, ఉమ, మౌనిక , స్వర్ణ మరియు ప్రకాశ్, విత్తన పంపిణీ చేసిన రైతులు పాల్గొన్నారు.

### ప్రజావాణి 'తప్పుడు రిపోర్టుల' గని

## కలెక్టర్ అంటే 'భయం' లేకపోవడమే!

**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, జూన్ 03, సి కే న్యూస్** సంగారెడ్డి పట్టణం, కలెక్టరేట్ కార్యాలయం లో ప్రతి సోమవారం జరుగుతున్నా ప్రజావాణి కార్యక్రమం 'ఫిర్యాదులతో ప్రారంభమై యాత్రికంగా విచారిస్తూ తప్పుడు రిపోర్టులతో మూసివేయబడుతు' బాధితులకు మరింత మనోవేదనకు గురి చేస్తున్న అధికారుల తీరు వెలుగులోకి వచ్చింది. కొన్ని ముఖ్యమైన కీలక శాఖలకు సంబంధిచి అధికారులు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కు సైతం తప్పుడు రిపోర్టులతో నివేదికలు సమర్పిస్తున్నారు. ప్రజావాణి లో వచ్చిన పిర్యాదులు సంబంధిత అధికారులకు పంపించామా..? అనే ప్రశ్నకు జవాబు దారితనంగా యాత్రికంగా మాత్రమే పనిచేస్తు, తదుపరి క్రమంలో సంబంధిత అధికారుల ద్వారా వచ్చిన రిపోర్టుల పై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యం వహించడం కూడా ముఖ్యమైన కారణమే అని తెలుస్తుంది. ఈ ప్రక్రియలో సంబంధిత అధికారుల ద్వారా ఎలాంటి తప్పుడు రిపోర్టులు, నివేదికలు సమర్పించిన వాటిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తో ప్రజావాణి కార్యక్రమ యొక్క 'ముఖ్య ఉద్దేశం' వాటి 'లక్ష్యం' నిర్వీర్యం అవుతూనే వున్నది. సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడి, అక్రమార్కుల వల్ల ప్రభావితమై సంబంధిత ఫిర్యాదుల పట్ల 'తప్పుడు రిపోర్టులు, నివేదికలు' సమర్పిస్తున్నారు. డివిజన్, మండల్ స్థాయిలో పని చేసే అధికారులు సైతం జిల్లా కలెక్టర్ ను తప్పుదోవ పట్టించడం అట్టి విషయాలను జిల్లా కలెక్టర్ గ్రహించలేక పోవడం కూడా ఒక కారణమేనని, జిల్లా కలెక్టర్ మంచి తనానికి ఇతర ఉద్యోగులు అవకాశంగా తీసుకొంటున్నారని పలుగురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐనప్పటికీ కలెక్టర్ ద్వారా ఎలాంటి శాఖాపరమైన క్రమశిక్షణ తక్షణ చర్యలు తీసుకోకపోవడం, జిల్లా కలెక్టర్ అంటే భయం, భక్తి లేకుండా పోయిందని ప్రజావాణి లో పిర్యాదు చేసిన పిర్యాదు దారులు బహిరంగానే మాట్లాడుతున్నారు.




### పాకాల వాగులో గుర్తుతెలియని

## వ్యక్తి మృతి దేహం



**సి కే న్యూస్:**గూడూరు మండలంలోని కొల్లాపూర్ గ్రామ శివారులో గంగాదేవి పల్లి తండా వద్ద ఉన్న పాకాల వాగులో గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు గ్రామస్తులు గుర్తించి పోలీసులకు తెలిపారు. మృతుడు గోధుమ కలరు చొక్కా నల్లని రంగు పాయింటు వేసుకున్నట్టు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు ఎవరికైనా మృతదేహం పట్ల అనుమానంగా ఉంటే తమకు సమాచారం ఇవ్వాల్సిందిగా
ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు

### తెలంగాణ ఉద్యమ అమర వీరుడు

### జనగాం వెంకన్న ను మరచిపోయారా?



**సి కే న్యూస్** గూడూరు మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో తెలంగాణ రాదని బెంగతో జనగం వెంకన్న అక్టోబర్ 18 2011న గుండెపోటుతో అకాల మరణం చెందారు తెలంగాణ సాధన కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరులలో జనగం వెంకన్న ఒక్కరూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ఒక ఉద్యోగం ఇస్తానని బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు మాటలుగానే మిగిలిపోయాయి తెలంగాణ ప్రభుత్వ లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగంతో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాగు చేసుకోవడానికి మూడెకరాల భూమి ఇస్తానని పేర్కొన్నారు కానీ ఇప్పటివరకు ఎటువంటి పథకాలు గాని అమరవీరుల కుటుంబాలకు అందలేదు ఆ కుటుంబాలు ఏమితోచని నిస్సహాయ స్థితిలో ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల కుటుంబాల ఆదుకోవాలని అమరవీరుల కుటుంబ సభ్యులు ప్రాధేయపడుతున్నారు

# విద్యార్థుల ఎన్రోల్మెంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**చౌటుప్పల్. సి కే న్యూస్,**టిఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంపు కోసం విద్యార్థుల ఎన్రోల్మెంట్ ప్రచార జాతా వాహనాన్ని యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు పాల్గొని వారి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు విద్యార్థులకు అందించబడుతుందన్నారు. విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో డీఈఓ కె.సత్యనారాయణ, ఏడి ప్రశాంత్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్,జేఏసీ నాయకులు ఉపేందర్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య , జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, ఉపాధ్యక్షులు, జిల్లా కోశాధికారి, జిల్లా కార్యదర్శిలు,వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యోగస్తులకు ఉచిత యోగ శిక్షణ తరగతులు.



**దేవనకొండ సి కే న్యూస్,**మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయం ఉద్యోగులకు మరియు ఎస్ హెచ్ జి పొదుపు మహిళలకు యోగా శిక్షణా తరగతులను ఎంపీడీవో రమణారావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా శిక్షణ తరగతుల ద్వారా ఉద్యోగులు యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి ఇది ఒక మంచి అవకాశాన్ని పేర్కొన్నారు. ఉద్యోగస్తులకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని అనంతరం పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఇన్చార్జి నరసన్న, యోగ డాక్టర్ శ్రీనివాసులు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హరి, సిసిఎస్ ముద్ద రంగడు, మస్తాన్, ప్రభాకర్, స్వామన్న సచివాలయం ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.


# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

● సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా




**చౌటుప్పల్. సి కే న్యూస్,**కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో 6 గ్యారంటీలు, వందల హామీల తోటి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కడం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా అన్నారు. మంగళవారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి. ఆరు నెలలు దాటుతున్న నేటికీ రేషన్ కార్డులు అందజేయలేదన్నారు. రేషన్ కార్డులు రాక ప్రజలు తినటానికి తిండి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో రేషన్ కార్డు పేర్లు వచ్చినప్పటికీ ఇంతవరకు రేషన్ కార్డులు రాకపోవడం విడ్డూరమని అన్నారు.ఎప్పుడు అధికారులకు ఫిర్యాదు చేసిన మీ సేవలో అప్లై చేసుకోమని చెబుతూ ఉన్నారన్నారు. రేషన్ కార్డులు అందించక కాలయాపన చేయడమేనా ప్రభుత్వ పాలన అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష అభిషేకం



**శ్రీశైల దేవస్థానం సి కే న్యూస్,**లోక కళ్యాణం కోసం షష్టిని పురస్కరించుకుని దేవస్థానం ఈరోజు(03.06.2025) ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికా నక్షత్రం, షష్టి తిది రోజులలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారీ సేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామి వారికి పూజలు జరపడం వలన లోక కళ్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తులగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రమణ్య స్వామి అనుగ్రహంతో శత్రు బాధలు, గ్రహ పీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతాన భాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని. పాడి సమృద్ధిగా ఉండాలని జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని. దేశంలో అగ్ని ప్రమాదాలు వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని. జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చక స్వాములు సంకల్పాన్ని పటించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది అనంతరం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం అర్చన తరువాత సుబ్రహ్మణ్య స్తోత్ర పారాయణాలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్లు. మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# ఆత్మగౌరవంతో జీవించేదే వ్యవసాయం

- వ్యవసాయానికి నీటిని తీసుకొచ్చే బాధ్యత నాది
- మొదటి దశలో 148 చెరువుల అభివృద్ధికి ఎస్టిమేషన్స్ పంపించాం
- వ్యవసాయంలో కొత్త విధానాలను అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువ రైతులు
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్. సి కే న్యూస్ ,**మన కష్టాన్ని మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో రైతు జీవించేదే వ్యవసాయమని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడులోని రైతు వేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ రైతులకు పంటల సాగు, మెలుకులవలపై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ రైతుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... వ్యవసాయానికి ప్రధాన వనరు నీరు ఆనీటిని తీసుకువచ్చి రైతులను ఆదుకునే బాధ్యత తనదని అన్నారు.

మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేది వ్యవసాయమని, ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ రైతులు ఎక్కువ రాబడిని పొందాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి ప్రధాన వనరు నీరేనని ఆ నీటిని తీసుకొచ్చే బాధ్యత తనదని అన్నారు.మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా యజ్ఞం చేస్తున్నామని ఒకవైపు శివన్న గూడెం రిజర్వాయర్ కి నీటిని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తూనే మరోవైపు చిన్న నీటి వనరుల ద్వారా భూగర్భ జలాలు పెంచే విధంగా మొదటి దశగా 148 చెరువులను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. వ్యవసాయంలో కొత్త విధానాలను ఎప్పటికప్పుడు అవలంబిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న యువ రైతులను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యానవన శాఖ రైతులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడిని సాధిస్తున్న యువ రైతులను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం ఆధునిక పద్ధతులను అనుసరించి సాగుచేస్తూ ఎక్కువ దిగుబడిని,అధిక రాబడిని పొందుతున్న యువ రైతుల విజయ గాధలను ఇతర రైతులకు పరిచయం చేస్తూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆధునిక పద్ధతుల ద్వారా ఉద్యానవన శాఖ సలహాలు సూచనలతో వ్యవసాయం చేస్తే అధిక రాబడి పొందవచ్చని ఈ సమావేశం ద్వారా రైతులకు విన్నవించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి విద్యాసాగర్, అధికారులు, నాయకులు, నియోజకవర్గంలోని యువ రైతులు పాల్గొన్నారు.





# నేడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేత

● ఎంపీడీవో బి.సందీప్ కుమార్



**చౌటుప్పల్. సి కే న్యూస్** చౌటుప్పల్, నారాయణపూర్ మండలాలు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు చౌటుప్పల్ మండలం, దామెర గ్రామ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నేడు బుధవారం ఉదయం 9:30 గంటలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయబడుతుందని, ఈ అవకాశమును లబ్ధిదారులు నిర్దేశించిన ప్రదేశానికి సకాలంలో చేరుకొని సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సందీప్ కుమార్ పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి.



**దేవనకొండ సి కే న్యూస్**ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ డిమాండ్ చేశారు. తహశీల్దార్ ప్రసాద్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నుంచి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బాసటగా, చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వ డి ఎన్ టి వసతి గృహం ఉండేదని అన్నారు. ఈ వసతి గృహం లో వందలాదిమంది విద్యార్థులు లబ్ధి పొంది నేడు ఉన్నతమైనటువంటి స్థాయిలో ఉండడం జరిగిందని అన్నారు. అయితే ప్రస్తుతం నిర్వహణ లోపంతో మూత పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో వసతిగృహం లేనందువల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. దీంతో మండలంలో విద్యా ప్రమాణ స్థాయిలు తీవ్రంగా దిగజారిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మధు, భరత్,ఈశ్వర్,అనిల్,రామాంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణి




**చౌటుప్పల్. సి కే న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం రైతు వేదిక నందు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు" అను కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, శాస్త్రవేత్త డాక్టర్ రాజయ్య లు పాల్గొని రైతులకు పలు సూచనలను చేశారు. "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం" కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండలాల్లోని ఎంపిక చేయబడిన ప్రతి రెవెన్యూ గ్రామానికి 3 రైతుల గానూ 10 కిలోల వరి విత్తనం కే.ఎన్.ఎం – 1638 సన్నరకం,3 కిలోల పెసర విత్తన ఎం.జి.జి –385 కిట్లను వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనాలను సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని సూచించారు.రెండు సీజన్ లకు కూడా విత్తనాలు సరిపడే విధంగా రైతులకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సరఫరా చేసిన వరి,పెసర విత్తనాలు సాగు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ఒక రైతు నుంచి మిగతా రైతులు కొనే విధంగా నాణ్యమైన విత్తనాల తయారు చేసి రైతులకు ఇవ్వాలని కోరారు. సింగిల్ విండో కార్యాలయంలో జీలుగు,వరి విత్తనాల రైతులకు అందుబాటులో ఉన్నాయని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ డైరెక్టర్ సప్పిడీ సంజీవ రెడ్డి,క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఇక ఖాళీ స్థలాలకు ట్యాక్స్

టర్ హైదరాబాద్ పరిధిలో మీకు ఓపెన్ ప్లాట్ ఉందా..? అయితే మీకో షాకింగ్ న్యూస్. మీరు ఖాళీ స్థలానికి ట్యాక్స్ కట్టాల్సిందే. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయం కీలక ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని ఖాళీ స్థలాల యజమానులకు పన్ను చెల్లించాలని సూచించారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ల శాఖ నుండిచిపొందిన వివరాల ఆధారంగా.. వేకెంట్ ల్యాండ్ టాక్స్ బకాయిల వివరాలను అన్ని జోన్లు, సర్కిళ్లు, డివిజన్లకు అందించింది. ఈ బకాయిలను వసూలు చేయడానికి జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. కింది స్థాయిలోని బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లకు లక్ష్యం టార్గెట్లను నిర్దేశించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని చెప్పారుఇక జీహెచ్ఎంసీ కమిషనర్ ట్రేడ్ లైసెన్సుల జారీ అధికారాన్ని ఇటీవల సర్కిల్ డిప్యూటీ కమిషనర్లకు బదిలీ చేశారు. గతంలో ఈ అధికారం గ్రేటర్ పరిధిలోని సహాయ వైద్యాధికారులు, పశు వైద్యాధికారుల వద్ద ఉండేది. అవకతవకలు, జవాబుదారీతనం లోపం వంటి సమస్యలను నివారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. పన్ను వసూళ్ల బాధ్యత కూడా డిప్యూటీ కమిషనర్లదేనని జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం తాజా ప్రకటనలో స్పష్టం చేసింది.జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లలో గణనీయమైన పురోగతి సాధిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో జీహెచ్ఎంసీ రూ. 2,038 కోట్లకు పైగా ఆస్తి పన్నును వసూలు చేసి చరిత్ర సృష్టించింది. ఇది జీహెచ్ఎంసీ చరిత్రలోనే అత్యధిక వసూలు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది రూ. 121 కోట్లకు పైగా ఎక్కువ. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ రూ. 3,000 కోట్ల ఆస్తి పన్ను వసూలును లక్ష్యంగా పెట్టుకుంది. పౌరులు తమ ఆస్తి పన్నును జీహెచ్ఎంసీ వెబ్‌సైట్, మీసేవ కేంద్రాలు, లేదా నిర్దేశిత బ్యాంక్ శాఖల ద్వారా చెల్లించవచ్చు. సకాలంలో పన్ను చెల్లించకపోతే నెలకు 2శాతం వడ్డీ వర్తిస్తుందని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. పన్ను వడ్డీ భారం తప్పాలంటే బాధ్యతగా ట్యాక్స్ చెల్లించాలని సూచిస్తున్నారు.

## సికింద్రాబాద్ కు సమ్మర్ ట్రైన్స్

వేసవి సెలవుల చివరి దశకు చేరాయి. ఈ నేపథ్యంలో స్వస్థలాలకు వెళ్లిన ప్రజలు తిరిగి నగరాలకు పయనమవుతుండటంతో రైల్వే స్టేషన్లలో రద్దీ గణనీయంగా పెరిగింది. ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని.. అనేక ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు ప్రకటించారు. జూన్‌లో 150 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించిన వివరాల ప్రకారం.. దీనిలో సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ మధ్య మొత్తం 16 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ రైళ్లు రెండు నెలల పాటు నడపబడతాయి.సికింద్రాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే ప్రత్యేక రైలు (నంబర్ 07041) ప్రతి గురువారం రాత్రి 10:40 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు శుక్రవారం ఉదయం 10:45 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 12, జూన్ 19, జూన్ 26వ తేదీల్లో నడుస్తుంది. మళ్లీ జులై నెలలో.. జూలై 3, జులై 10, జులై 17, జులై 24, జులై 30 తేదీలలో సేవలు అందిస్తుంది.కాకినాడ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక రైలు ప్రతి శుక్రవారం ఉదయం 6:55 గంటలకు బయలుదేరి.. శనివారం ఉదయం 07:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 13 నుంచి ప్రతీ శుక్రవారం బయలుదేరుతుంది. ఆగస్టు1న చివరి ట్రిప్ వేయనుంది. ఈ ప్రత్యేక రైళ్లు నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లె, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో ఫస్ట్ %ూజ%, సెకండ్ థర్డ్ కోచ్‌లతో పాటు ఇతర తరగతుల బోగీలు కూడా అందుబాటులో ఉంటాయిప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. చాలా వరకు ట్రౌన్లను చర్లపల్లి టెర్మినల్‌కు మార్చారు. అయితే ఈ కాకినాడ టౌన్ ప్రత్యేక రైలును మాత్రం సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుందని అధికారులు తెలిపారు.

**చర్లపల్లి స్టేషన్ నుంచి మరికొన్ని ట్రైన్స్..**

హైదరాబాద్ నగరానికి నాలుగవ అతి పెద్ద రైల్వే టెర్మినల్‌గా చర్లపల్లి అభివృద్ధి చేయబడింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి నుంచి రైళ్లు నడపడం ప్రయాణికులకు, ముఖ్యంగా నగర తూర్పు ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక్కడ నుంచి కూడా ప్రత్యేక ట్రైన్స్ జన్ 6వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం టు చర్లపల్లి మార్గంలో ఎనిమిది రైళ్లు జూన్ 6 (శుక్రవారం) నుండి జూలై 25 వరకు సేవలందిస్తాయి. చర్లపల్లి టు విశాఖపట్నం రైలు తిరుగు ప్రయాణంలో ఎనిమిది రైళ్లు జూన్ 7 నుండి జూలై 26 వరకు అందుబాటులో ఉండనున్నాయి.విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు.. రైల్వే ప్రచారం లేక ఖాళీగానే ప్రయాణంఈ ప్రత్యేక రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కామారెడ్డి సహా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలకు అనుగుణంగా ఈ రైళ్లను ఉపయోగించుకుని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని రైల్వే అధికారులు సూచించారు. టికెట్ బుకింగ్ కోసం రైల్వే వెబ్‌సైట్‌ను లేదా రైల్వే యాప్‌లను ఉపయోగించుకోవచ్చు.

## మరో హైవే విస్తరణకు మోక్షం

తెలంగాణలో మరో హైవే విస్తరణకు మోక్షం లభించింది. నిజామాబాద్- జగ్దల్‌పూర్ జాతీయ రహదారి విస్తరణ పనులకు పర్యావరణ, అటవీశాఖ అనుమతులు లభించాయి. దీంతో ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిహారంపై కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లగా.. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఇది ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల మీదుగా మంచిర్యాల వద్దనున్న క్యాతన్‌పల్లి వరకు కొనసాగుతుంది.2016లో కేంద్ర ప్రభుత్వం భారత్‌మాల పరియోజన ప్రాజెక్టు కింద గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా రాయపట్నం గోదావరి వంతెనకు సమాంతరంగా కొత్తపల్లి వద్ద మరో నూతన వారధిని నిర్మించనున్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ జనావాసాలకు దూరంగా.. కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూముల గుండా సాధ్యమైనంత తక్కువ భూసేకరణతో ఈ విస్తరణ పనులు చేపట్టాలని ప్రణాళికలు రూపొందించింది. గత ఏడాది అక్టోబరులో శాటిలైట్ సర్వే నిర్వహించింది. అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవోలు రైతులతో సమావేశమై భూసేకరణ ప్రక్రియను ప్రారంభించారు.జిల్లాలో 30 గ్రామాల్లోని 240 మంది రైతుల నుంచి సుమారు 250 హెక్టార్ల భూమిని సేకరించారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ నుంచి వెల్గటూర్ మండలం స్తంభంపల్లి వరకు భూసేకరణ దాదాపు పూర్తయింది. భూములు కోల్పోతున్న రైతులు, భూముల వివరాలతో పాటు తుది అవార్డుల ప్రకటన చేయాల్సి ఉంది. దీంతో ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో నష్ట పరిహారం జమ కానుంది. గత నెలలో ధర్మపురి మండలంలో కొందరు రైతులు తమ వ్యవసాయ బావులు నమోదు కాలేదని కలెక్టరుకు ఫిర్యాదు చేయగా.. రెవెన్యూ సిబ్బంది సర్వే చేసి వాటిని నమోదు చేశారు.

# ఫ్లెక్సీలపైనే చర్చంతా

ఎవరు ఔనన్నా కాదన్నా.. ఎవరు ఒప్పుకున్నా.. ఒప్పుకోకున్నా.. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం మొత్తం కల్వకుంట్ల కవిత చుట్టూ తిరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత కుమార్తెగా కాకుండా.. ఆమె పార్టీకి భిన్నంగా సొంత శైలిలో ముందుకు కదులుతున్న తీరు చుట్టూనే ఇప్పుడు తెలంగాణ రాజకీయం పరిభ్రమిస్తోంది. తలలు పండిన రాజకీయ విశ్లేషకులు సైతం.. కవితకు ఇంతటి ప్రాధాన్యత ఎలా వచ్చిందని విస్మయం చెందుతున్నారంటే అతిశయోక్తి లేదు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ లీకైన క్షణం నుంచీ మీడియా మొత్తం కవిత చుట్టూనే తిరుగుతోందనడంలో ఆశ్చర్యంలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సమయంలో కూడా కవితకు అత్యంత ప్రాధాన్యత లభిస్తున్నది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసం ఎదుట వెలిసిన ఫ్లెక్సీలు ఇప్పుడ్ను టాక్ ఆఫ్ ది స్టేట్ గా మారిపోయాయి. అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. యోధుడి కుమార్తెకు భయమన్నదే లేదు అన్న క్యాప్షన్ తో ఉన్న ఫ్లెక్సీ అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ ఫ్లెక్సీ చుట్టూ గులాబి జెండాలు ఉన్నప్పటికీ వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావనే లేదు. ఇక ఆ ఫ్లెక్సీలలో కవిత తెలంగాణ బొగ్గుగని కార్మికుల కమిటీ కండువా ధరించి ఉన్న ఫొటో ఉంది. ఇప్పుడీ ఫ్లెక్సీల చుట్టూనే చర్చ నడుస్తోంది. కవిత రాజకీయ అడుగులు ఎటు అన్న చర్చ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరు వంటి అంశాలను కూడా మరుగున పరిచేసిందని పరిశీలకులు అంటున్నారు. లంగాణలో ఇప్పుడు రాజకీయాలన్నీ కల్వకుంట్ల కవిత చుట్టూనే తిరుగుతున్నాయి. తండ్రికి రాసిన లేఖ లీక్ తరువాత జరిగిన పరిణామాలు ఆమె బీఆర్ఎస్ తో తెగతెంపులు చేసుకోవడం ఖాయమన్న సంకేతాలనే ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావన, ప్రమేయం లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే ఆమె ఆమె తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా వెలసిన ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఎక్కడా బీఆర్ఎస్ పేరు కానీ, బీఆర్ఎస్ జెండా కానీ లేదు. అయితే కేసీఆర్, జయశంకర్ ఫొటోలు మాత్రం ప్రముఖంగా ఉన్నాయి. ఇప్పుడు ఆమె తాజాగా ప్రారంభించిన జాగృతి కార్యాలయమే ఒక వేళ ఆమె రాజకీయ పార్టీ ప్రారంభిస్తే.. ఆ పార్టీ కార్యాలయంగా మారినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో నేడో, రేపో కవిత కొత్త పార్టీ ప్రకటన ఉంటుందన్న అభిప్రాయం కూడా రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతోంది. అయితే ఇక్కడే ఒక సందేహాన్ని కూడా పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. కవిత బీఆర్ఎస్ కు దూరంగా వేస్తున్న రాజకీయ అడుగుల వెనుక ఆమె తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహం ఉందా అన్నదే అ సందేహం. మామూలుగా అయితే కవిత తీరు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ కు స్పష్టమైన హెచ్చరికగానే భావించాల్సి ఉంటుంది. ఆమె బాహాటంగానే తన సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకించారు. అదే సమయంలో కేసీఆర్ ను దేవుడిగా అభివర్ణించారు. ఇప్పుడు కవిత తన సొంత పార్టీని ప్రకటిస్తే ఏం జరుగుతుంది? తమిళనాడులో డీఎంకే, ఏఐఏడిఎంకేలా బీఆర్ఎస్ రెండుగా నిట్టనిలువుగా చీలిపోతుందా? బీఆర్ఎస్ నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలను కవిత తన వైపునకు తిప్పుకోగలరా? అంటే ఆమెకు అంత సీన్ లేదన్న సమాధానమే అన్ని వర్గాల నుంచీ వస్తోంది. అయితే తమిళనాడులో డీఎంకే అన్నాడీఎంకేలు

ఆ రాష్ట్రంలో జాతీయ పార్టీలకు అవకాశం, చోటు లేకుండా చేశాయి. ఇప్పుడు కవిత వేరుకుంపటి కూడా అలాంటి వాతావరణం సృష్టించడానికేనా అని పరిశీలకులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ అదే కారణమై ఉంటే మాత్రం కవిత అడుగుల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు. ఎందుకంటే రాజకీయంగా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి దానిని నిర్వహించేంత స్థాయి కవితకు లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే కవిత సొంత పార్టీ యోచన, ప్రయత్నాల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు.

# అమల్లోకి స్లాట్ బుకింగ్ విధానం



రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం%ఀ% స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం అమల్లోకి రానుంది. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.ఈ సరికొత్త విధానంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.స్లాట్ బుకింగ్ విధానంతో సత్ఫలితాలు వచ్చాయని మంత్రి పొంగులేటి చెప్పారు. పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు చేసిన చోట్ల%ఀ% ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయిందని%ఀ% పారదర్శకంగా మెరుగైన సేవలు అందాయని చెప్పారు. 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు.ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. గత పద్ధతితో పోల్చితే%ఀ%. స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని పేర్కొన్నారు.అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -ఏఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ అందుబాటులో ఉంటుంది. ఇందుకోసం 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయి. అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుంది. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ%ఀ% ఏఐ చాట్‌బాట్ - మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు.త్వరలో డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను తీసుకువస్తామని మంత్రి పొంగులేటి తాజాగా ప్రకటించారు. డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇందులో అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ మాడ్యూల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయని వివరించారు.ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయి. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది.

బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో

భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలుచేస్తున్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు.

# మారుతున్న విద్యావిధానం

పాఠ్యపుస్తకంలో ఉన్నది ఉన్న ట్లుగా బోధించే మూసపద్ధతి బోధనకు ఉపాధ్యాయులు స్వస్తి పలుకనున్నారు. వినూత్న పద్ధతుల్లో ఇకనుంచి విద్యార్థులకు బోధించనున్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బోధనా పద్ధతుల్లో విద్యా శాఖ మార్పులు తీసుకురానుంది. అందుకు ఉపాధ్యాయులను సంసిద్ధం చేసింది. గతంలో కంటే పూర్తి భిన్నంగా తరగతి గదుల్లో విద్యార్థులకు బోధించే లా ఇటీవల టీచర్లకు ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు.పుస్తకంలోని పాఠాన్ని ఏదో మొక్కుబడిగా చెప్పేశామని కాకుండా ఉపాధ్యాయులు సరికొత్త పద్ధతులను అమలుచేయాలని ఆదేశించారు. వీలైతే ఆటాపా టలతో బోధించాలని సూచించారు. పిల్లవాడిని ఆకర్షించేలా, సులువుగా అర్థమయ్యేలా బోధనా పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. ఆక్టివిటీస్ బేస్‌గా విద్యాబోధన ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమవ్వడమే కాకుండా ఎక్కువ కాలం గుర్తుండి పోతుంది.ఇందుకు టీచర్ పాఠాలు చెప్పేటప్పుడు విద్యార్థులను ఇన్‌వాల్వ్ చేయాలని అధికారులు సూచించారు. కేవలం బ్లాక్‌బోర్డుపై సుద్దముక్కతో పాఠాలు చెప్పకుండా అవసరమైన చోట బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధనా పద్ధతులను అమలుచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులు, ఎన్‌రోల్‌మెంట్‌పై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విడతల వారీగా ఉపాధ్యాయులు, ఎంఈవోలకు శిక్షణ ఇస్తోంది. ఇప్పటికే ఉపాధ్యా యుల శిక్షణ పూర్తి కాగా, ప్రస్తుతం ఎంఈవోల శిక్షణ కొనసాగుతోంది. త్వరలో ప్రతీజిల్లా నుంచి బెస్ట్ ప్రాక్టీసెస్ టీచర్లను ముగ్గు రి చొప్పున ఎంపిక చేసి సదస్సును నిర్వహించనున్నారు.

ప్రభుత్వ బడుల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్..

ఒకవైపు తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై నమ్మకం సన్నగిల్లడం, మరోవైపు ప్రైవేట్ బడులు ఆకర్షిస్తుండటంతో సర్కారు బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ ప్రతిఏటా పడిపోతోంది. చదువుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చుచేస్తున్నా ఎన్‌రోల్‌మెంట్ పడిపోతుండటంతో ప్రభు త్వ స్కూళ్ల మనుగడ ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో 42,900బడులుంటే అందులో 30,022 (70 శాతం) ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో ఎన్‌రోల్‌మెంట్ కేవలం 27.8లక్షలు (38.11 శాతం విద్యార్థులు) మాత్రమే ఉన్నారు. ఇక ప్రైవేట్ స్కూళ్లు 12,125 (28.26 శాతం) ఉండగా, వీటిలో మాత్రం 44.31లక్షలు (60.75 శాతం) మంది విద్యార్థులున్నారు. గత ఆరేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య క్రమంగా తగ్గుతుంటే..ప్రైవేట్ స్కూళ్ల లో పెరుగుతోంది. దీంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు కోత పడుతోంది. సమగ్రశిక్ష ప్రాజెక్టు కింద రాష్ట్రాలకు కేంద్రం నిధులిస్తోంది. అయితే వీటిని సకాలంలో వివిధ కార్యక్రమాలకు ఖర్చుచేయాల్సి ఉం టుంది. వాటిని ఖర్చు చేయకుంటే నిధుల్లో కేంద్రం కోత విధిస్తుంది.2025 విద్యాసంవత్సరం నుంచి ప్రత్యే క

కార్యాచరణ తీసుకున్న విద్యాశాఖ అటు ప్రభుత్వ బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు, వినూత్న పద్ధతుల్లో బోధించేందుకు ప్రణాళికలు రచించింది. జూన్ 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొని బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించనున్నారు.ప్రతీ బడిలో ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు, ఎంఈవోలు కృషిచేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ఈ విద్యాసంవత్సరం నుంచి జిల్లాకు 30 చొప్పున ప్రీప్రైమరీ తరగతులు సైతం ప్రారంభించాలని విద్యాశాఖ ఇప్పటికే భావించింది. అయితే వీటికి సంబంధించిన ఉత్వర్వులు జారీ కావాల్సి ఉంది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## జగన్ లో ఛేంజ్.. ఇక ఛేజింగ్ మొదలుపెడతారా?

వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు.

**ఐదేళ్ల పాటు మర్చిపోయన...**

ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది.

**ఈసారి అధికారంలోకి వస్తే...**

అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.%వా% లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్ నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళు తున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తలలో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**


**వైద్యుల పని సులభతరం**


**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**

**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.



కుశిత కల్లపు క్యూట్‌నెస్‌ని వెదజల్లుతుంది

# ప్రేమలు బ్యూటీ రేటు అదరగొడుతుందిగా!

ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రతీ వారం స్టార్లు మారుతూ ఉంటారు. ఒక వారం ఒకరు విజేతగా నిలిచి స్టార్ అయితే, మరోవారం ఇంకొకరు స్టార్ అవుతాయి. అందుకే ఇండస్ట్రీలో ఎవరెప్పుడు క్లిక్ అవుతారో, ఎవరికెప్పుడు ఎలాంటి స్టార్‌డమ్ వస్తుందో ఎవరూ చెప్పలేరు. కొంతమంది ఎన్నేళ్లు కష్టపడినా క్లిక్ అవకపోతే, మరికొందరికి మాత్రం ఫేమ్ వచ్చి రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోతుంటారు. ప్రేమలు సినిమాలో నటించిన మమిత బైజు కు కూడా ఇలాంటి అదృష్టమే పట్టుకుంది.

ప్రేమలు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయిన మమిత ప్రస్తుతం తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటిస్తోంది. వరుసపెట్టి సినిమాలు చేస్తున్న అమ్మడు, క్రేజ్ ఉన్నప్పుడే క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతో తన రెమ్యూనరేషన్ ను కూడా బాగా పెంచిందని వార్తలు వినిపిస్తున్నాయి. మలయాళ ఇండస్ట్రీలో ముందుగా ఎన్నో సినిమాల్లో



సపోర్టింగ్ రోల్స్ చేసిన మమితకు ప్రేమలు సినిమా మంచి క్రేజ్ ను తెచ్చిపెట్టింది. ఆ సినిమా వల్లే అమ్మడికి పలు భాషల్లో అవకాశాలొస్తున్నాయి. ప్రస్తుతం మమిత టాలీవుడ్ లోని అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న డ్యూడ్ సినిమాతో పాటూ దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న జననాయగన్ లో కూడా నటిస్తోంది. ఇంతకుముందు ఒక్కో సినిమాకు రూ. 50 లక్షలు లోపే ఛార్జ్ చేసిన మమిత, ఇప్పుడు డ్యూడ్ కోసం రూ. 75 లక్షలు తీసుకుంటుందట. విజయ్ తో చేస్తున్న జననాయగన్ సినిమాకైతే ఏకంగా మమిత రూ. 1 కోటి ఛార్జ్ చేస్తుందని సమాచారం. ఈ రెండూ సినిమాలూ మంచి టాక్ తెచ్చుకుని హిట్ గా నిలిస్తే మమిత క్రేజ్ మరింత పెరగడం ఖాయం. అప్పుడు ఈ రెమ్యూనరేషన్ ను మమిత ఇంకా పెంచే అవకాశాలున్నాయి.



సంజీదా షేక్ తన తాజా ఫ్యాషన్ షూట్‌లో చాలా అందంగా ఉంది

# ఇన్నర్‌లో సిద్ధిక రెబల్ యాటిట్యూడ్

సిద్ధికా శర్మ పరిచయం అవసరం లేదు. నేచురల్ స్టార్ నాని సరసన పైసా వసూల్ చిత్రంలో నటించింది. కానీ టాలీవుడ్ లో ఈ భామకు కలిసి రాలేదు. అటు హిందీ పరిశ్రమలో ప్రయత్నించినా కానీ, ఆశించినంతగా పాపులర్ కాదు. అడపాదడపా పంజాబీ మ్యూజిక్ ఆల్బమ్ లతో అభిమానులకు మాత్రం టచ్ లో ఉంది. తాజాగా సిద్ధిఖి శర్మ మరో పంజాబీ సింగిల్ తో అభిమానుల ముందుకు వచ్చింది. అయితే సిద్ధిక శర్మ సోషల్ మీడియాల్లో తన అభిమానులకు కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటిస్తోంది. తాజాగా ఈ బ్యూటీ ఇన్నర్ సొగసును ఎలివేట్ చేస్తూ, కుర్రకారు హృదయాలను స్పర్శించింది. బ్లాక్ కలర్ ఇన్నర్, కాంబినేషన్ బ్లాక్ ట్రాక్ ని ధరించిన సిద్ధిక రెబలియన్ స్టైల్లో ఫోజులిచ్చింది. బ్లాక్ ఇన్నర్ పై కవరింగ్ కోట్ ని కూడా ధరించింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే సిద్ధిక సినిమాలు, సిరీస్ లతో బిజీగా ఉంది. మరోవైపు సింగిల్స్ లోను నర్తిస్తోంది. ఇటీవలే విడుదలైన -ఓయే మఖ్నా- నుండి రొమాంటిక్ ట్రాక్ - ఎన్హా అంఖియాన్ చ్ పావా కివే కజ్రా-లో కొత్త జంట సిద్ధికా శర్మ - అమ్మీ విర్క్ పై గీతం. ఇప్పుడు టి సిరీస్ భూషణ్ కుమార్ నిర్మించిన తాజా ఆల్బమ్ లో సిద్ధిక మరోసారి మెరిసింది. అద్భుతమైన ఎమోషన్స్ పలికిస్తూ మంచి సాహిత్యంతో పాటల్ని స్వరపరిచే గాయకుడు-స్వరకర్త మనన్ భరద్వాజ్ రొమాంటిక్ గీతం-మై తేరే సంగ్-లో సిద్ధికకు అవకాశం కల్పించారు. ఇది ఒక అందమైన రొమాంటిక్ సాంగ్. ఒక చిన్న టౌన్ లో అందంగా మలిచారు. మానవ్ తో సిద్ధిక రొమాన్స్ గొప్పగా పండింది. ఈ పాటకు సాహిల్ బఘ్రూ దర్శకత్వం వహించారు.



ఇప్పుడు అన్ని స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. బాలీవుడ్ - పంజాబీ మ్యూజిక్ సర్క్యూట్‌లో ఇప్పటికే సుపరిచితమైన పేరు మనన్ భరద్వాజ్, యానిమల్ నుండి అర్జన్ వైల్లీ, యారియన్ 2 నుండి ఊంచి ఊంచి దీవారేన్ లతో పాపులరయ్యాడు. అతడి నుంచి లేటెస్ట్ సాంగ్ -మై తేరే...- ప్రేక్షకులను ఆకట్టుకుంది.